క్లుప్తంగా

ర్యాగింగ్ అరికట్టాలి



మాట్లాడుతున్న జడ్జి దీప్తి

రామగిరి(నల్లగొండ): విద్యా సంస్థల్లో ర్యాగింగ్ అరికట్టాలని లీగల్ సెల్ సెక్రటరీ జడ్జి బి.దీప్తి అన్నారు. శుక్రవారం లీగల్ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలోని దీప్తి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతరుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగదుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ సతీష్ కోడే, నరసింహారావు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం మండల కన్వీనర్‌గా యాదగిరి



చిట్యాల : తెలంగాణ కుమ్మరి సంఘం చిట్యాల మండల కన్వనర్‌గా ముత్యాలమ్మగూడెంకు చెందిన సిలువేరు యాదగిరిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు చేతరాజు వెంకటేశ్వర్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరి మాట్లాడుతూ కుమ్మరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మర్రిగూడ : తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం జైకిసాన్ బృందం సహకారంతో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై మండల కేంద్రంలోని గ్రామభారతి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. జైకిసాన్ బృందం సభ్యుడు నరేందర్ రెడ్డి, గ్రామభారతి హార్టికల్చర్ కళాశాల చైర్మన్ స్తంభాద్రిరెడ్డి, ప్రదీప్, హెచ్ఓ శ్వేత, ఎం.లక్ష్మారెడ్డి, సుందర్‌రెడ్డి, గిరి ప్రసాద్‌శర్మ, జగత్‌రెడ్డి, సూర్యకళ, రైతులు, రామకృష్ణ, శ్రీనివాస్‌రాజు, విజయరామారావు, పెద్దులు, రాజిరెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గీత కార్మిక సొసైటీకి ఐదెకరాలు ఇవ్వాలి

చండూరు : ప్రతి గ్రామంలో గీత కార్మిక సొసైటీకి ఐదెకరాల భూమి ఇచ్చి, ప్రభుత్వమే ఈత వనాన్ని పెంచి ఇవ్వాలని గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శంకర్ కోరారు. శుక్రవారం చండూరులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర గీతపనివారాల సంఘం మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నక్కపోతు ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగం, మండల కార్యదర్శి సతీష్ కుమార్, సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, గీతకార్మిక సంఘం మండల కార్యదర్శి గంట నగేష్ మాజీ సర్పంచ్ పాలకూరి సత్యం, పల్లె మల్లేష్ నరహరి, రాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ : బీసీ కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి సీఎం కేసీఆర్ రూ.400 కోట్లు బీసీ కార్పొరేషన్‌కు విడుదల చేయడం చారిత్రాత్మకమని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి ఆయన పాలాభిషేకం చేసి విలేకరులతో మాట్లాడారు.

రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ వాహనాలు, పారిశుద్ధ్య సామగ్రికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపాలిటీ వాహనాల షెడ్డును చైర్మన్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. షెడ్డులో ఉన్న ట్రాక్టర్లు, ఆటోల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సామగ్రి గదిని పరిశీలించి సాక్ వివరాల రిజిస్టర్‌లను పరిశీలించారు.

రోగులకు పండ్ల పంపిణీ

మునుగోడు : డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్, బీజేపీ యువ నాయకులు విజయ్, బోయ సురేష్, సునీల్, సులేమాన్, మునుగోడు సాయి, నరేష్, రవి, వెంకట్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం లేక అవస్థలు

- వంట చేయడానికి ముందుకురాని ఏజెన్సీ నిర్వాహకులు
- ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్న పాఠశాల విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



తానేదారుపల్లిలో ఇంటి నుంచి బాక్స్ తెచ్చుకుని భోజనం చేస్తున్న విద్యార్థులు

మర్రిగూడ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు నోచుకోవడం లేదు. మర్రిగూడ మండలంలోని సరంపేట, తానేదారుపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి భోజనం తిని రావడం, లేదంటే ఇంటి నుంచి భోజనం బాక్స్‌లు తెచ్చుకోవడం షరా మామూలుగా మారింది. ఇళ్లు దూరంగా ఉన్న విద్యార్థులు పస్తులు ఉంటున్నారు.

ప్రభుత్వం అందించే విధానం...

మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు 50 మంది విద్యార్థులు ఉన్నచోట ఒక ఏజెన్సీకి రూ.1000 చొప్పున, వందకు పైగా ఉన్న చోట ఇద్దరికి రూ.1000 చొప్పున ప్రభుత్వం వేతనం చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.45, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ.8.14, అదేవిధంగా 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.10.14 చొప్పున చెల్లిస్తున్నారు. 1–5వ తరగతి విద్యార్థులకు 100 గ్రాములు, 6–10వ తరగతి విద్యార్థులకు 150 గ్రాముల భోజనంతోపాటు ప్రతి విద్యార్థికి రోజువిడిచి రోజు గుడ్డు అందించాలి. దీనికి గాను ప్రభుత్వం రూ.5 చెల్లిస్తుంది.

సరంపేట పాఠశాలలో..

మర్రిగూడ మండల వ్యాప్తంగా 38 ప్రభుత్వ పాఠశాలల్లో 2334 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అందులో సరంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 1–7వ తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థులు 53 మంది ఉన్నారు. ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి మధ్యాహ్న భోజనం నిలిపివేశారు. రెండు రోజుల క్రితం మధ్యాహ్నభోజనం వండడం మొదలుపెట్టారు.

తానేదారుపల్లి పాఠశాలలో..

తానేదారుపల్లి ప్రాథమిక పాఠశాలలో 18 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జూలై మాసంలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు కాలేదు. ఈ పాఠశాలలో కూడా విద్యార్థులు ఇంటి నుంచి మధ్యాహ్న భోజనాన్ని తెచ్చుకోవడం లేదంటే ఇంటికి వెళ్లి తిని రావడం జరుగుతోంది. తమకు రోజువారీ కూలీ కూడా గిట్టుబాటు కాకపోవడంతోనే వంట చేయడం లేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలయ్యేలా చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటి నుంచి బాక్స్ తెచ్చుకుంటున్నాం



ఈ సంవత్సరం మొదటి నుంచే బడిలో అన్నం వండి పెట్టకపోవడంతో ఇంటి నుంచే బాక్స్‌లో భోజనం తెచ్చుకుని మధ్యాహ్నం తింటున్నాం. బడిలో రోజుతప్పించి రోజు గుడ్డు వండి పెడతారని చెప్పారు కానీ పెట్టడం లేదు.

–సిరిసాల శ్రీమన్, 2వ తరగతి, తానేదారుపల్లి

గ్రామస్తుల సహకారం అవసరం



ఏజెన్సీలు తమకు గిట్టుబాటు కావడం లేదని అంటున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి విద్యార్థులకు మ.ధ్యాహ్న భోజనాన్ని అందిస్తాం. అందుకు గ్రామ స్థాయి నుంచి కూడా సహకారం అవసరం.

–గురువారావు, మండల విద్యాధికారి

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు



కేతేపల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇనుపాముల ఆవాస గ్రామం రాయపురంలో వార్డు సభ్యులు పసల ప్రవీణ్, మేరీస్టెల్లా జోజప్పలతో పాటు దాదాపు 100 మంది శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ మదాను లూర్దుకొండయ్య, సబిస్టైన్, పసల జోజప్ప, ప్రకాష్, బాలకుమార్, పసల విజయ్, సుధారాణి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

కేతేపల్లి మండలంలోని క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు జీవప్రకాశం బల్లెం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో క్రైస్తవుల సమాధుల తోటకు స్థలం కేటాయించాలని, ఫ్రీజర్ బాక్స్, బరియల్ వాహనం ఇప్పించాలని కోరారు. అదేవిధంగా నూతన చర్చిల నిర్మాణం, చర్చిల మరమ్మతులు, ప్రహరీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. పాస్టర్లు జిల్లా సుదర్శన్, డానియల్, జాషువా, ఝిహెజ్కెలు, సుదర్శన్ ప్రభాకర్, చింతమళ్ల సీనయ్య పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

కేతేపల్లి మండలంలోని ఇనుపాములలోని మల్లన్న గుట్టపై నిర్మించనున్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు వీలుగా 65 నంబరు జాతీయ రహదారి నుంచి నిర్మిస్తున్న ఘాట్‌రోడ్డు పనులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. కాలినడకన గుట్టపైకి వెళ్లిన ఎమ్మెల్యే.. పనులు నాణ్యతాప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు, అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పనిస్వర్ణలత సురేష్, స్థానిక సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, బొజ్జ అరవింద్, పాశం ప్రభాకర్‌రెడ్డి, చల్ల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయాలి

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్, శ్మశానవాటిక, దోబిఘాట్, 100 పడకల వైద్యశాల, మెయిన్ సెంటర్‌లో జంక్షన్ పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. అదేవిధంగా వివిధ కుల సంఘాలకు కేటాయించిన కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, ఏఈ గౌతమ్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన 50 ముదిరాజ్ కులస్తుల కుటుంబాలు నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బొందు సైదులు, కాడబోయిన జానయ్య, శంకరయ్య, కొరివి సత్తయ్య, సాలయ్య, లింగస్వామి, బొందు రాజు,కాండింగు వెంకన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ, గుండాల శ్రీను, విజయ్‌కుమార్, బండారు గణేశ్ పాల్గొన్నారు.

బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

కట్టంగూర్ : హైదరాబాదులో శనివారం జరిగే బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం కట్టంగూర్‌లో వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ప్లీనరీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సకినాల రవికుమార్, గోగికార్ రమేష్, ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, ఎంపీటీసీ తవిడబోయిన భవాని, గద్దపాటి దానయ్య, ఆకుల సోమేశ్వర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో జరగనున్న బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరూరి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు.

కర్ణాటక తరహాలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

కనగల్ : కర్ణాటక రాష్ట్రం తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దాసరి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 31 గ్రామాల యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఒక్కో బూత్‌కు ఐదుగురు యూత్ కాంగ్రెస్ నాయకులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి గడపకు వెళ్లి వివరించాలన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



ధర్నా చేస్తున్న గాంధీనగర్ కాలనీవాసులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ వీధులు బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కల్లెం నాగేశ్వరరావు, సిరిగిరి లక్ష్మయ్య, హుస్సేన్, వానరాసి వెంకన్న, పర్వతం మహేష్, అంజయ్య, కడమంచి లక్ష్మి, కల్లెం జయమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

నాంపల్లి : రైతులు తమ పొలాల్లో వేసిన పంటలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మునుగోడు డివిజన్ సహ వ్యవసాయ సంచాలకుడు డి.ఎల్లయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దాపురం గ్రామంలో పత్తి, వరి, ఇతర పంటలను పరిశీలించి మాట్లాడారు. ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర గ్రామంలో గౌరైలకాపరుల సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మల్లెబోయిన సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా బింగి ఐలయ్య, కార్యదర్శిగా దొండ అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా రెమడాల వెంకన్న, తరాల నవీన్, మల్లెబోయిన అమృత, యాదమ్మ ఎన్నికయ్యారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి



నల్లగొండలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి పోతెపాక సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ డప్పు కొట్టే వారికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోగరి అనిల్‌కుమార్, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, భవాని ప్రసాద్, ఐతరాజు సిద్ధు, బాకి నరసింహ, వెన్నమల్ల మహేష్, సుధాకర్, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాలలకు ప్రాధాన్యం కల్పించాలి

నల్లగొండ టౌన్ : దళిత బంధు పథకం మొదటి విడతలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని, రెండో విడతలో మాలలకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ మాల మహానాడు నాయకులు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఏఓ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. గోలి సైదులు, తల్లమల్ల యాదగిరి, బాలశివరాజు, చలిచీమల యాదయ్య, మేడిపల్లి లక్ష్మణ్, రెడ్డిమల్ల వెంకటేష్, మెరుగుమల్ల భిక్షం, శ్రవణ్, సైదులు, అనిల్ పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వంగూరి రవి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సుంకిశాల సైదులు శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, డుప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టే వారికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు శ్రీనివాస్, దళిత మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నకిరేకంటి మహేష్, వంగూరి జానయ్య, శివ శంకర్, నల్ల సురేష్, పల్లె కృష్ణ, విష్ణువర్ధన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అయిటిపాముల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళిత బంధు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పబ్బు వెంకన్న, నీలం నాగరాజు, లింగయ్య, బొమ్మగాని నాగరాజు, జూలూరి నాగరాజు ఉన్నారు.

కోమటిరెడ్డి సవాల్‌కు కేటీఆర్ సిద్ధమేనా ?



నార్కట్‌పల్లిలో మాట్లాడుతున్న దైద రవీందర్

నార్కట్‌పల్లి : వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాపై భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన సవాల్‌కు మంత్రి కేటీఆర్ సిద్ధమేనా అని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై కోమటిరెడ్డి చేసిన సవాల్‌ను మంత్రి కేటీఆర్ స్వీకరించాలి కానీ ఎమ్మెల్యేలు స్వీకరించే స్థాయి కాదన్నారు. 24 గంటల పేరుతో రైతులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ బండారం బయటపెడితే దానిని కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్, కేటీఆర్ కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వ మోసాలను బయటపెట్టడంతో వెంటనే సబ్ స్టేషన్‌లోని లాగ్ బుక్కులన్నింటిని ఏఈలకు సరెండర్ చేయాలని ఆదేశాలు ఇచ్చారంటే ఉచిత కరెంటు పేరుతో రైతులను కేసీఆర్ కుటుంబం ఎంత మోసం చేస్తుందో అర్థం అవుతోందన్నారు. ఒకే విడతలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సర్పంచ్ నూకల శంకర్, ఎంపీటీసీ సైదులు, భూపాల్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, కిట్టు, జెర్రిపోతుల భరత్ తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



చిట్యాల : మాట్లాడుతున్న రుద్రవరం లింగస్వామి



మునుగోడు : వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



కట్టంగూర్ : ఎంపీపీ ముత్తిలింగయ్యకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

నల్లగొండ రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి సైదులు, రాములు, నారాయణ, రాములు, రాంబాబు, అనిల్, భాస్కర్, సుధాకర్, పాండు పాల్గొన్నారు.

కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములకు పంచాయతీ కార్మికులు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పొన్న అంజయ్య, వెంకన్న, యాదమ్మ, శ్రీను, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

చిట్యాల : గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రుద్రవరం లింగస్వామి కోరారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరింది. సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ పాల్గొన్నారు.

కనగల్ : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద 9 రోజులుగా జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, శేఖర్‌రెడ్డి, యూనియన్ మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, వనమ్మ, భిక్షం, జానకిరాములు, యాదగిరి, శివ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గ్రామ పంచాయతీ కార్మికులు తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. చండూరులో పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగల వెంకటేష్, మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, రఫీ, మొగుదాల వెంకటేశం, సురేష్‌నాయక్ , గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

నాంపల్లి : మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వీధుల్లో కార్మికులు, కళాకారులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. నరేష్, మరియమ్మ, వెంకటమ్మ, రామస్వామి, రవితేజ, పార్వతమ్మ, సులోచన, గణేశ్, ఎల్లమ్మ,శ్రీశైలం ఉన్నారు.

కార్మికులకు రూ.10వేల ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చేపడుతున్న సమ్మె శుక్రవారం 9 రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రూ.10 వేలు అందజేశారు. సమ్మెకు పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నాయకులు వడ్డే భూపాల్‌రెడ్డి, నర్సింహ, యాదయ్య, సత్తయ్య, కోటయ్య, వెంకన్న, రాములు, కొంపెల్లి సైదులు, భాగ్యమ్మలింగారెడ్డి, దేవమ్మ, మల్లేష్, శంకర్, చంద్రశేఖర్, భరత్ గౌడ్, నాగరాజు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశారు. రెడ్డిమల్ల యాదగిరి, కంభంపాటి లక్ష్మయ్య, లింగయ్య, జలేందర్, విజయ్, శంకరయ్య, పెంటయ్య, సుజాత, దొడ్డి ప్రవీణ్, ఈశ్వరయ్య ఉన్నారు.

మర్రిగూడ : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం సర్పంచ్‌లు నల్ల యాదయ్య, ఆంబోతు సధాకర్‌నాయక్‌కు వినతిపత్రాలు అందచేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, హన్మంతు, రాములు, సునీత, నరసింహ, మంజుల, సుజాత, లచ్చయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలు శుభ్రం చేస్తూ.. చెత్త సేకరిస్తూ..



మురుగు కాలువను శుభ్రం చేస్తున్న తేలకంటిగూడెం సర్పంచ్ రాంబాబు

కనగల్ : జీపీ కార్మికులు తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లోని మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. స్పందించిన తేలకంటిగూడెం గ్రామ సర్పంచ్ బొగరి రాంబాబు గ్రామంలో ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేస్తూ, ట్రాక్టర్ స్వయంగా నడుపుతూ చెత్తను సేకరిస్తున్నాడు. గ్రామంలో ఉన్న బోర్లలో నీళ్లు సరిగ్గా లేకపోవడంతో మోటార్లు కాలిపోయాయి. దీంతో మోటార్లను బయటకు తీయించి మరమ్మతు పనులను చేయిస్తున్నాడు.

నగదు బదిలీ చేయాలి

నాంపల్లి : గొర్రెల పంపిణీ కోసం డీడీలు చెల్లించిన యాదవులకు నగదు బదిలీ చేయాలని హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ యాదవ్, పాశం యాదగిరి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ అమర వీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొరె సాయిరాం, గొల్ల కురుమ గోల్‌దెబ్బ సంఘం రాష్ట్ర కన్వీనర్ మలుగు యాదయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు నెల్లికంటి రాఘవేంద్ర, పృథ్వీరాజు, వినోద్‌కుమార్ ఉన్నారు.

బీజేపీని ఓడించాలి

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన నియోజకవర్గ సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కందాల ప్రమీల , మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ గవర్నర్‌కు సన్మానం

నల్లగొండ టౌన్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఇ గవర్నర్‌గా సీహెచ్‌వీ శివప్రసాద్ అమెరికాలో ప్రమాణ స్వీకారం చేసి నల్లగొండకు వచ్చిన సందర్భంగా శుక్రవారం లయన్ భవనంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు మర్రిగూడ బైపాస్ నుంచి కార్ల ర్యాలీ నిర్వహించారు. యారాల ప్రభాకర్‌రెడ్డి, నంబూరి ప్రసాద్, మోహన్‌రావు, జగిని భీమయ్య, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, శాంతయ్య,పాల్గొన్నారు.

నకిరేకల్ : లయన్స్ క్లబ్ గవర్నర్ సీహెచ్ వి.శివప్రసాద్‌ను స్థానిక లయన్స్ క్లబ్, నవ్యక్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో శాలువాతో సత్కరించారు. నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బొల్లం శోభ కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, ప్రతినిధులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణ ప్రజలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రమణాచారి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 31వ వార్డు శ్రీనగర్ కాలనీలో హరిత శుక్రవారంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ ఖయ్యుంబేగ్, స్థానికులతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని, కొత్త డ్రెయినేజీ నిర్మించాలని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, ప్రదీప్, శ్రీనివాస్ ఉన్నారు.



మొక్క నాటుతున్న కమిషనర్ రమణాచారి

● గోరింటాకు ఉత్సవం



నల్లగొండ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మహిళలు శుక్రవారం గోరింటాకు సంబురం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విమల, సునీత, రిషిత, మమత, విజయ, సువర్ణ, సుమ, మాధవి, హేమలత పాల్గొన్నారు. - నల్లగొండ టూటౌన్